
శ్రీమతి మిద్దే జగన్నాధరావు సమర్పించు
యస్.వి.యస్. ఫిలింస్
SVS FILMS
శంఖుతీర్థం
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విజయనిర్మల
నిర్మాత: యమ్. జీవన్ కుమార్
సహనిర్మాతలు: యమ్. చంద్రకుమార్, యమ్. విజయకుమార్, యమ్. వెంకటరమణ కుమార్

తారాగణం

కృష్ణ	జయప్రద
నాగభూషణం	లత
గుమ్మడి	జయమాలిని
సారథి	సూర్యకాంతం
గిరిబాబు	పండరిబాయి
సి.యల్. నారాయణ	అత్తిలి లక్ష్మి
మిక్కిలినేని	సుంకర లక్ష్మి
ఎమ్. రంగారావు	
వేణుగోపాల్	
భీమరాజు	
చిట్టిబాబు	
మురళి	
ఒయస్ఆర్	

బాలనటులు : మాస్టర్ రమేష్, మాస్టర్ సునీల్‌కుమార్
బేబీస్వప్న, బేబి జ్యోతి

అతిథినటులు : హరనాథ్, హరిబాబు

కథా సంగ్రహం

"శంఖంలో పోస్తేనేగాని తీర్థం కాదు
కష్టసుఖాల్లో మునిగి తేలితేనేగాని జీవితంకాదు"

అది చక్రపురం అనే గ్రామం. ఆ గ్రామంలో మాధవయ్య రామయ్య అనేయిద్దరు సోదరులున్నారు. దేవుడులాంటి ధర్మయ్య మాస్టారు, కాకి లాంటి కరణం కామయ్య కూడా ఆ గ్రామవాసులే.

భర్తను పోగొట్టుకుని ఒక్కగానొక్క మొగబిడ్డ చక్రధరంతో అన్నదమ్ములైన మాధవయ్య రామయ్యల పంచన చేరింది లక్ష్మీదేవి. కొన్నాళ్లకు మాధవయ్య భార్య శాంత ఒక ఆడ పిల్లను ప్రసవించి కన్నుమూసింది. ప్రాణప్రదమైన భార్య మరణం మాధవయ్యను విరాగిని చేసింది. అది ఆసరాగా తీసుకుని రామయ్య అన్నగారి ఆస్తిని స్వాదీనం చేసుకోవడమేగాక అక్క లక్ష్మీదేవి పొలం కూడ మింగడానికి ప్రయత్నిస్తుండగా ధర్మయ్య మాస్టారి సహాయంతో మిగిలిన ఆస్తి అమ్ముకుని కన్న బిడ్డతో పట్నంచేరింది లక్ష్మీదేవి. ఈ వలయంలోంచి ఆమె తప్పించుకోగలిగింది గాని మాధవయ్య కూతురు వందనను తప్పించలేకపోయింది. పిన తండ్రి యింట్లో పనిమనిషిగ మారింది. పినతల్లి కొట్టినా, ఆమె కూతురు మంగతిట్టినా కనీసం 'అమ్మా' అని నోరారా అనుకునే యోగ్యత కూడా పోగొట్టుకుంది.

డాక్టరైన చక్రధరానికి చక్రపురంలోనే గవర్నమెంటు డాక్టరుగా వుద్యోగంవచ్చిందని తల్లి సందేహించినా ఆమెనువొప్పించాడు.

రైల్వేస్టేషన్‌లో ధర్మయ్య మాస్టారి కోసం చూస్తున్న చక్రధరం, లక్ష్మీదేవిలకు రామయ్య కూతురు మంగ స్వాగతం

చెప్పింది. ఆమె చేసుకున్న కృత్రిమ అలంకారం వచ్చీరాని యింగ్లీషుభాష తల్లీకొడుకులను ఆశ్చర్యపరచాయి.

వందనను చూడగానే చక్రధరం మనస్సు ఆనందంతో పురివిళ్ళు తొక్కింది, కానీ ఆయింట్లో ఆమె దీనస్థితి చూసి కృంగిపోయింది. ఆసంగతి పెద్ద మామయ్యతో మాట్లాడాలని ఆశ్రమానికి వెళ్ళి మాట్లాడలేక తిరిగొచ్చాడు.

చిన్న మామయ్య పుత్ర బుద్ధిని తన చిన్న నాటి స్నేహితుడైన శేషారెడ్డి ద్వారా తెలుసుకున్నాడు. మంగను పెళ్ళిచేసుకోమని ఎన్నిసార్లు అడిగినా చక్రధరం తెలివిగా తప్పుకుంటూ వచ్చాడు. కానీ మంగ చక్రధరంపై మనస్సు పెంచుకుంది. చక్రధరంమనసు వందన వైపు మొగ్గుతుంది.

ఆశ్రమంలో వందన జ్వరంతో ఉన్నా రామయ్య, రుక్మిణి ఆమెసంగతి పట్టించుకోలేదు. కాని చక్రధరం, లక్ష్మీదేవి ఆశ్రమంచేరి ఆమెను ఆదుకున్నారు. ఇక ఆమెను తిరిగియింటికి వెళ్ళొద్దని ఆమెకు ఆసరాగా తామున్నామని చెప్పారు.

తనకాబోయే అల్లుడు వందనవైపు మొగ్గుతున్నాడేమోనని, ఎరగా అతనికి ఒక పెద్ద హాస్పిటల్ కట్టించాలని స్థలంకోసం పేదలయిళ్ళు తగులబెట్టించాడు. చక్రధరం, శేషారెడ్డి ఆపేదలకు సహాయపడ్డారు.

చక్రధరం మందులు చల్లడానికి వచ్చిన హెలికాప్టరును, తల్లిని రుక్మిణమ్మను మంగను తీసుకెళ్ళిచూపించాడు తానే

స్వయంగా నడిపాడు. వూరునుంచి వచ్చిన రామయ్య అల్లుడు హెలికాప్టరు నడిపాడన్న విషయం తెలుసుకొని పొంగిపోయాడు.

ఏకాంతంగా వున్నప్పుడు మాట్లాడాలని ఎదురుచూస్తున్న చక్రధరానికి వందన ఏకాంతంగా దొరికింది. మాట్లాడబోగా రుక్మిణి అడ్డుపడింది. అతన్ని వందనని కలిపి తిట్టి, వందనను యింటికి రమ్మనికొట్టింది. వందన యిక సహించలేకపోయింది. ఎదురుతిరిగింది. చక్రధరానికి కర్తవ్యం గుర్తుకొచ్చి ఆమెకు హక్కు వున్న పొలంలో ధాన్యం తేవడానికివెళ్ళాడు.

వందనతో జరిగిన అవమానం రుక్మిణి రామయ్యతో చెబుతుండగా పొలంలో ధాన్యం తీసుకెలుతున్నాడని విని రామయ్య మనుష్యులతో చక్రధరం అంతుతేల్చుకోడానికి బయలుదేరాడు. కాని చక్రధరం ధాన్యం బస్తాలను ఆశ్రమానికిచేర్చాడు.

ఎన్నాళ్ళనుంచో బావపై మనసు పెంచుకుంటున్న మంగ బావ తనకు దక్కడేమోనని ఒక రాత్రి అతని దగ్గరకు వెళ్ళి అడిగింది. కాని అతనికి తనపై ప్రేమలేదని వందనం పైనే యిష్టమని తెలుసుకొని బాధతో తిరిగొచ్చింది.

అవమానంతో మండిపోతున్న రామయ్య గుండెల్లో మరిన్ని సమిధలు వేశాడు కరణం కామయ్య. వందనను వంచే పథకం తయారయింది.

చక్రధరం సరియైన సమయంలో కల్పించుకోవడంతో అది కూడ విఫలమైంది. కామయ్య వందన చక్రధరంల గురించి

పుకారులేవదీశాడు. పుకారు వూరంతా వ్యాపించింది. వందన తన బావను ఆశ్రమం ఛాయలకు రావద్దని శాసించింది. రామయ్య, కామయ్య చక్రధరాన్ని చంపెయ్యాలని నిర్ణయించుకున్నారు. చాటుగా వారిమాటలు విన్న మంగ తల్లడిల్లిపోయింది.

చక్రధరాన్ని చంపాలని వేసిన రామయ్య పథకం నెరవేరిందా ?

చక్రధరం మంగను పెళ్ళిచేసుకున్నాడా ? వందనను పెళ్ళి చేసుకున్నాడా ?

చక్రధరాన్ని చంపాలని వేసిన పథకాన్ని మంగవిని, బావను రక్షించుకునే ప్రయత్నం ఎలాచేసింది ?

భార్యమరణంతో విరాగియైన మాధవయ్య దారుణ మారణ హోమం జరుగుతుంటే మెదలకుండా వున్నాడా ?

ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం వెండితెరపై చూడండి.

పాటలు

పాట 1 రచన : డా. సి. నారాయణరెడ్డి

పాడినవారు : పి. సుశీల

ఈ వేళలో — ఈ స్వరాలలో
ఎన్నెన్ని భావనలో
ఏమవున రాగిణులో
దేవుని చరణాల వాలాలనీ !

చరణం : 1 నెమలి ఆడినా — కోయిల పాడినా
ఆదేవుని ఆరాధనకే !
మెరుపు మెరిసినా — మబ్బుకురిసినా
పరమాత్ముని అభిషేకానికే
ప్రతి కిరణం వెలుగుతుంది !
ప్రతి పవనం సాగుతుంది ఆ !
దేవుని సన్నిధి చేరాలనీ !!

చరణం : 2 కల్లలు ఎరుగని — కలతలు లేని ఈ
చల్లని సుమవనిలోన
వెదురు వెదురులో — విరుల పొదలలో
ఉదయించే స్వరధునిలోన
ప్రతి అణువు పరవశించే !
నా మనసే పల్లవించే ! ఆ
దేవుని నీడను నిలవాలనీ !!

రచన : శ్రీ వేటూరి

పాట 2 పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం & పి.సుశీల

పల్లవి : తలుపు మూయనా లైటు తీయనా
ఆమె : గుప్పుగా గూడుగా నువ్వు నేనూ
రెప్పవుంటూ నవ్వుకుంటూ రేగిపోదామా

అతడు : తలుపు మూయకు లైటు తీయకు
రేగకు ఊగకు నువ్వు నేనూ
వేరుగుంటే వంటికెంతో మంచిదంటూ తే !!

చరణం : 1 నిదరనీవుంటే నిదరపోనంది ముదిరిపోయింది వలపే!!
ఆమె : నిదురపోతుంటే ఎనకవున్నట్టు ఉలికిపడుతుంది వయసు
అతడు : హే ! ఈడువేడెక్కి పోతుంటే అంతే
నాడిప్పుడెక్కి పోతె గల్లంతే
మంత్రమే పెట్టనా తంత్రమే వెయ్యనా
జలుబు గిలుబు దెబ్బతోనే జబ్బులన్నితిప్పికొడతాలే
" తలుపు!!

చరణం : 2 పుటకలో వింత పులకరింతంట చిటికలేసిందియిప్పుడే
చిలిపిగా క్రొత్త సలపరింతంట చిగురులేసిందిఇప్పుడే
అతడు : హై – ఒళ్ళు పొగరెక్కిపోతుంటే అంతే
వయసు పొగరాసి సెగలున్న మంటే
మడుగులో ముంచనా మంటలే ఆర్పనా
పులుపూసలుపూతిమ్మిరంతా ఇప్పుడే
నే తిప్పికొడతాలే తలుపు

పాట 3

పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం,
పి. సుశీల.

ఆమె: అబ్బా ! నీరసం
ఏమిటో ఆయాసం
బిళ్ళుందా ?
అతడు : లేదు
ఆమె : అమ్మమ్మమ్మమ్మ

కాలునొప్పిగా వున్నట్లుంది
నాది నుంటుందా ?

అతడు : లేదు

ఆమె : లేదా ! లేదా ఏంలేదా !
అయ్యో నా రాత
ఏమి డాక్టరు పోవయ్యా
గొప్ప డాక్టరు నువ్వయ్యా !!
మాకా లేదు మంచి లేదు
మనిషికి మనసే లేదయ్యా

అతడు : ఏమ్మా కాలినొప్పా ?
ఎక్కడమ్మా !

ఆమె ఇక్కడ

అతడు చెప్మా అహహహా
ఇది మాయరోగం అమ్మాయీ
దీనికి నాటుమందే వెయ్యాలీ

!!ఇదిమాయ!!

జీలకర్ర, సింగినాధం
అల్లం బెల్లం పట్టెయ్యాలి

ఆమె చేనులాంటి వయసుంది
పైరులాంటి సొగసుంది

ఆమె మనక పడితే మనసులోన చిలకపలికింది
వేటాడే చూపు నీది
వెంటాడే ఊపు నాది

ఆతడు అగ్గిగాలి ఏకమైతే భగ్గుమంటుంది
అందుకే అందుకే వాతల్లో తగ్గమంటుంది
నిప్పు తగ్గమంటుంది ...... !!ఏమిడాక్టరు!!

ఆతడు ఏటికైనా ఒడ్డుంది
ఎందుకైనా హద్దుంది

ఆతడు సరసుకైనా మనసుపడ్డంటే సరసమవుతుంది

ఆమె ఆహా

ఆతడు నీ మొక్కు చెల్లించే
దిక్కేదో గాలించు

ఆమె వద్దంటేనే మోజు పెరిగి
ముద్దులడిగేది
అందుకే
అందుకే
ఒరయ్యో చిక్కురేగింది
పిచ్చిపట్టింది

!!ఏమిడాక్టరు!!

పాట 4

పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం
పి. సుశీల, ఎస్.పి. శైలజ కోరస్

కోరస్ మామామియో ! మా మామియో
మామామియో ! నా సామియో!!

పల్లవి : కొత్తపొద్దు పొడిచింది
కోడెగాలి వీచింది
పల్లపడుచు గుండెలోనా
పాలపిట్ట కూసింది !

చరణం :

ఆమె:1 మామా ! ఓచందమామా ! నీకెంతటి దీమా!
చూపించవు ప్రేమ ! వలచే చెంగలువపైన

ఆతడు : ఏమ్మా ! గుమ్మాడే గుమ్మా ! గోరింటరెమ్మా !
సరసాలొద్దమ్మా ! అరరే పదిమందిలోన !

ఆమె : 2 : సరసమంటే ఒప్పుకోడు సాములయ్యా

ఆమె : 1 : రంజులేమి తెలుసుకోడు రాములయ్యా

ఆమె : 2 : ఈగ వాలనీయడయ్యా వెంకటయ్యా

ఆమె : 1: దీని భావమేమిటయ్యా తిరుమలయ్యా !

ఆతడు : ఆరచాటునుంటే ! వొదిగివుంటే ! అందమే అందం
తెరదాటి రాదమ్మ ప్రియుని అనురాగం

చరణం :

ఆమె : 2 : అవ్వా — ఏచెకుముకిరవ్వా — ఏ లకుముకి గువ్వా
ఏముద్దులమువ్వా — నిన్నే కాజేస్తుందేమో

ఆతడు : ఏది — ఆగువ్వ ఏది — నీ ఊహేనీది
ఎందుకు ఈ సోది

పగలేకలగంటివేమో

ఆమె : 1 : ఎన్ని నేర్చినాడమ్మ రామ రామ

ఆమె : 2 : ఏమి చురక లేసేనమ్మ రామ రామ

ఆమె : 1 కాలికేస్తే మెడకేసె రామ రామ

ఇద్దరు: చాలు చాలు లెంపలేసుకుందామా

అతడు : నరదాగా అంటే — విసురుతుంటే —ఉరికిపడతారా
ఆడాలి ఈవేళ అందరూ మనసారా !

పాట 5 రచన : వేటూరి
పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం
పి. సుశీల

అతడు : నామది మధురా నగరి
నీ యెద యమునాలహరి

ఆమె : కృష్ణ సంగీత మురళి
రాధ రాగాల రవళి
కలసి పరిసింది అందాల బృందావని

అతడు : చంచల కిరణం నయనం
హరి చందన కలశం వదనం
నీ నీలికురులు నా నీలగిరులు
నీ చిలిపి కనులు నావలపు వనులు
ఇవి సంగమించు సంగీత నదులు
రవి చూడలేని సాహిత్య నిధులు
నీ కరాలు హిమ శీకరాలు
నీ పదాలు ప్రణయాస్పదాలు
అంతులేని అనురాగ సాగరాలు
వెన్నెల కెరటం అధరం
అది మధురిమ కన్నా మధురం
మనరాసలీల మధుమాస హేల
సప్తస్వరాల రాగాల డోల
మన జవ్వనాలు నవనందనాలు
హిమ తుషారాలు సుమకుటీరాలు

వీక్షణాలు అతి తీక్షణాలు
ప్రణయ కావ్య మధురాక్షరాలు
శతవసంత శరద్వేణు స్వాగతాలు

"నామది!!

పాట 6

రచన : డా. సి. నారాయణరెడ్డి
పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : జగమేలే పరమాత్ముడవని ! నిను
శరణంటిని ఓదేవా ! నా
మొరను తలచి – నీగిరిని విడిచి ! ఈ
ధరణిని కాపాడరావా
తిరుమలేశా ! ఓ శ్రీనివాసా !

చరణం 1 ఎన్నెన్ని పూలతో నిను కొలిచినానో
ఎన్నేళ్ళు నీ మ్రోల నే నిలిచి నానో!
అందుకు ఫలమే అడిగితినా ! క్షణ
మైనా నీధ్యానం మరచితినా
తిరుమలేశా ! ఓ శ్రీనివాసా

చరణం 2 : నీకంటి నీడలే మబ్బులనీ !
నీచేతి చలువలే గాలులనీ !
ఎంతగ యిన్నాళ్ళు నమ్మితిని ! అది
వింత భ్రాంతి అని ఎరిగితిని !
తిరుమలేశా ! ఓ శ్రీనివాసా
పైరుల పెంచే వానలే జడివానలై – విషమించగా
ప్రాణం నిలిపే గాలులే సుడిగాలులై – వికటించగా

నదులు పొంగి — జలనిధులు పొంగి — క
ట్టలను తెంచి పల్లెలను ముంచి ! తరు
వుల సమూలముగ పెళ్లగించి !
కలోలించే వెల్లువలో — పెను వెల్లువలో !
తల్లులనూ ! పిల్లలనూ ! పైరులనూ ! పంటలనూ
చుట్టబెట్టుకొని పోతుంటే ! పొట్టబెట్టుకొని
పోతుంటే
పండిన పాపం బరలాయెనని అనుకుంటున్నావా ఏ
పాపం యెరుగని అమాయకులను బలిగొంటున్నావా
వేడుక చూస్తూ ఉన్నావా !
విధి నిర్ణయమంటున్నావా ! అయితే
ఇది నీనిర్ణయమైతే తుది నిర్ణయమైతే
ఈపువ్వులు వ్యర్థం - ఈ పూజలు వ్యర్థం
నీధ్యానం వ్యర్థం — నాజన్మం వ్యర్థం నను !
తీసుకెళ్లవయ్యా ఇక తీసుకెళ్లవయ్యా !

సాంకేతిక నిపుణులు

కథ : ఆరికపూడి (కోడూరి) కౌసల్యాదేవి
మాటలు : కె. అప్పలాచార్య
పాటలు : డా.సి. నారాయణ రెడ్డి
వేటూరి సుందరరామ్మూర్తి
స్టిల్స్ : శ్యామ్ ప్రసాద్
మేకప్ : ఎస్.కె. భాబు, మాధవరావు, వెంకటేశ్వరరావు,
ధనకోటి, విజయన్
స్టంట్సు : రాఘవులు
దుస్తులు : బి. బాలకృష్ణ
ఆర్ట్ : భాస్కరరాజు
ఎడిటింగ్ : ఆదుర్తి హరినాథ్ – కె. రవీంద్రబాబు
నృత్యం : శ్రీనివాస్
సంగీతం : చక్రవర్తి
ఛాయాగ్రహణం: ఎస్.ఎస్. లాల్
సహనిర్మాతలు : ఎమ్. చంద్రకుమార్
ఎమ్. విజయకుమార్
ఎమ్. వెంకటరమణకుమార్

నిర్మాత **ఎమ్. జీవన్ కుమార్**

స్క్రీన్ ప్లే – దర్శకత్వం **విజయనిర్మల**

సమర్పణ **శ్రీమతి మిద్దె జగన్నాథరావు**

యస్.వి.యస్.ఫిలింస్ 16

శంఖుతీర్థం

-ఈస్ట్మన్ కలర్

